వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA


రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 45 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# మహా నిమజ్జనానికి సర్వం సిద్ధం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బోలో గణేశ్ మహరాజ్‌కీ..
## ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనానికి కౌంట్ డౌన్ స్టార్ట్..

హైదరాబాద్–ప్రజా స్వేచ్ఛ

గణేష్ శోభాయాత్ర.. ఇది ఏడు దశాబ్దాల చరిత్ర. సాగరమంత జనం మధ్య జరిగే మహా నిమజ్జనం. టన్నుల కొద్దీ జోష్.. అందుకే ఇది మస్త్ ఫేమస్. హైదరాబాద్ గణేషుడంటేనే వరల్డ్ ఫేమస్ గణేశుడు. బాలాపూర్ లడ్డూ వేలం ఎంతకు పోయిందన్న బ్రేకింగ్ న్యూస్ వింటేనే ఇక్కడ పండగ ముగిసినట్టు. ఖైరతాబాద్ గణేషుడి మహా నిమజ్జనం చూసి తరించాకే చవితి సంబరం ముగిసినట్టు. మొత్తంగా హైదరాబాద్ సంస్కృతిని, భక్తిని ఏకం చేసే శోభాయాత్ర విదేశీ పర్యాటకుల్ని కూడా ఎట్రాక్ట్ చేస్తుంది. ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, తర్వాత హైటెక్ సిటీ, ఆ మధ్యలో ఫిలిమ్ సిటీ.. ఇవన్నీ మధ్యలో వచ్చేవే తప్ప జ్ఞాపకాల్లో స్థిరంగా ఉండేవి కాదు. కానీ.. వినాయక చవితి ఉత్సవాల్లో కీలక ఘట్టం.. భాగ్యనగర శోభాయాత్ర. ఇది మాత్రం ఆధునిక హైదరాబాద్ సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవనంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. కుతుబ్ షాహీ నిజాం పాలన నాటి పురాతన దశ నుంచి మోడ్రన్ ఏరాలో సాఫ్ట్‌వేర్ హబ్‌గా ఎదిగి, ఎన్నెన్ని షేపులు మారినా.. భాగ్యనగరాన్ని ఒక్కటిగా చేసి చూపించే చెరిగిపోని జ్ఞాపకం మాత్రం ఇదొక్కటే.

### నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

33 కిలోమీటర్ల మేర సాగే శోభాయాత్రలో 40 గంటల పాటు 50వేలకు పైగా గణేశ్ విగ్రహాలు నిమజ్జనం అవుతాయి. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. నిమజ్జనం కోసం నగరం మొత్తం 403 క్రేన్లు ఏర్పాటైతే, సాగర తీరం చుట్టూనే 30 వరకు క్రేన్లు ఉన్నాయి. నిమజ్జనాలకు 10 లక్షల మంది భక్తులు వస్తారని పోలీసులు అంచనా వేస్తున్నారు. 600 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ట్యాంక్ బండ్‌కు దారితీస్తాయ్. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్నీ జాగ్రత్తలు చేపట్టారు. 200 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. 13 కంట్రోల్ రూమ్‌లు, 160 యాక్షన్ టీమ్‌లు, 3200 మంది ట్రాఫిక్ పోలీసులు14,486 మంది శానిటేషన్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

### బాలాపూర్ లడ్డూ వేలం

రికార్డులు బద్దలు కొట్టే లడ్డూ వేలం ధరలు శోభాయాత్రకు మరో ఎసెట్. ముఖ్యంగా బాలాపూర్ గణేష్ లడ్డూ 1980 నుంచి హాట్ ఫేవరిట్‌గా కంటిన్యూ ఔతోంది. 1994లో పదివేలు క్రాస్ చేసి అక్కడినుంచి జైత్రయాత్ర కొనసాగిస్తోంది. గత ఏడాది బాలాపూర్ లడ్డూ క్రియేట్ చేసిన రికార్డ్ 30 లక్షలా ఒక వెయ్యి. బాలాపూర్ లడ్డూ వేలం సెంటిమెంట్ భాగ్యనగరంలోని మిగతా మండపాలకు సైతం ఇన్‌స్పిరేషన్‌గా మారింది. అపార్ట్‌మెంట్లలో, గేటెడ్ కమ్యూనిటీల్లో సైతం గణేష్ లడ్డూలు వేలం పాటల్లో హాట్ కేకులుగా మారుతున్నాయి



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 45 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి



## ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి

- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సీఎం అయ్యారు
- తను అలాగే కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం


-మిగతా 3 లో




# దేశంలో భారీ ఉగ్రకుట్రకు ప్లాన్..

- కోటి మంది లక్ష్యం..
- పోలీసులు హై అలర్ట్

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**



దేశ ఆర్థిక రాజధాని ముంబై కి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ముంబై ట్రాఫిక్ పోలీసులకు ఫోన్ చేసిన ఓ వ్యక్తి.. నగరంలో మానవబాంబులతో దాడికి ప్లాన్ చేసినట్లు బెదిరించారు. కోటి మంది లక్ష్యంగా ఈ దాడి జరుగుతుందని.. నగరం మొత్తం దద్దరిల్లుతుందంటూ హెచ్చరించారు. ఈ బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన ముంబై పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంబై ట్రాఫిక్ పోలీసు హెల్ప్ లైన్ నంబర్‌కు ఈ బెదిరింపు కాల్ వచ్చింది. నగరం మొత్తం దద్ధరిల్లేలా

-మిగతా 3 లో




# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,**

మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ..

-మిగతా 3 లో

# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాటు

## ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు



- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాంబండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది.

-మిగతా 3 లో



# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

## 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

**హైదరాబాద్,**

ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా


-మిగతా 3 లో

# చైనా చీకట్లలోకి భారత్, రష్యా..

- చైనాను నియంత్రించాలంటే భారత్ తమకు సరైన భాగస్వామి
- ఆ మూడు దేశాలు కలిసిమెలిసి కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా'
- ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు..!

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

భారత్ , రష్యా దేశాలకు తాము దూరమైనట్లు అనిపిస్తోందని, వక్రబుద్ధి కలిగిన చైనా చీకట్లలోకి ఆ రెండు దేశాలు వెళ్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆ మూడు దేశాలు వర్ధిల్లాలని తాను కోరుకుంటున్నానని ఎత్తిపొడుపు కామెంట్ చేశారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ లో ఒక పోస్టు పెట్టారు.భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల చైనాలోని తియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో వేదిక పంచుకున్నారు.



ఈ సందర్భంగా భారత్-రష్యా, భారత్-చైనా, రష్యా-చైనా దేశాల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయి. ఆయా దేశాల ద్వైపాక్షిక అంశాలపై ఆ సమావేశాల్లో చర్చించారు. ఈ మూడు దేశాల మధ్య జరుగుతున్న

-మిగతా 3 లో



# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

- రైతులు నిరసన తెలిపితే వేధింపులా
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు.

-మిగతా 3 లో

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

## కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా

- ఏడాదిన్నరగా తిరోగమన దిశలో పాలన
- దెబ్బతిన్న రాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లండన్ బీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్

-మిగతా 3 లో



# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

- కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
- ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సీఎం
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,**

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్

-మిగతా 3 లో

# గుండె జబ్బులతోనే దేశంలో 30% మరణాలు..

### తాజా అధ్యయనం వెల్లడి



**న్యూఢిల్లీ: ప్రజా స్వేచ్ఛ**
భారత దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరు హృదయ సంబంధ వ్యాధుల కారణంగా మరణిస్తున్నారని, మొత్తం 30 మరణాల్లో 30 శాతం దీని కారణంగానే సంభవిస్తున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఇందులో గుండెపోటు, స్ట్రోక్స్ వంటిని ఉన్నాయి. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిపిన శాంపుల్ రిజిస్ట్రేషన్ సర్వే వివరాల నివేదికను 'మరణానికి కారణాలు' పేరుతో విడుదల చేశారు.దేశంలో 2021-23 మధ్య అసంక్రమిత వ్యాధుల కారణంగా 56.7 శాతం మంది మరణించారని ఈ నివేదిక తెలిపింది. అలాగే సాంక్రమిక, ప్రసూతి, ప్రసవానంతర, ఆహార లోపం తదితర కారణాలతో 23.4 శాతం మంది కన్నుమూశారు.


# ఈవీకి వైర్‌లెస్ చార్జింగ్.. జర్మనీ కంపెనీ పోర్షే వెల్లడి




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఎలక్ట్రిక్ వాహనాలకు వైర్‌లెస్ చార్జింగ్ టెక్నాలజీని జర్మనీ కంపెనీ పోర్షే అభివృద్ధి చేసింది. భౌతికంగా ఓ కేబుల్ కనెక్షన్ అవసరం లేకుండానే ఛార్జింగ్ చేయవచ్చునని తెలిపింది. 2026లో విడుదలయ్యే కేయెన్నే ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ టెక్నాలజీతో ఛార్జింగ్ పెట్టుకోవచ్చునని పేర్కొంది.తాము తయారు చేసిన ఛార్జింగ్ ప్యాడ్‌పైన కారును పార్క్ చేస్తే, ఛార్జింగ్ అవుతుందని వివరించింది. ఈ సిస్టమ్‌ను మ్యూనిచ్‌లో జరిగే ఐఏఏ మొబిలిటీ షోలో ప్రదర్శించనున్నట్లు తెలిపింది.

# అమెరికాలో విస్తరిస్తున్న కిస్సింగ్ బగ్స్

### ఇవి ప్రాణాంతక చాగస్ వ్యాధి కారకాలు



**వాషింగ్టన్: ప్రజా స్వేచ్ఛ**
అమెరికాలో 'కిస్సింగ్ బగ్స్' విస్తరిస్తున్నాయి. ఇవి నిద్రపోతున్న మనుషుల ముఖాలపై కుట్టి, ఆ గాయం పరిసరాల్లో ప్రమాదకరమైన పరాన్నజీవులను విడుదల చేస్తాయి. ఫలితంగా చాగస్ వ్యాధి సోకుతుంది. దీనిని సత్వరమే గుర్తించి, చికిత్స చేయకపోతే, నెమ్మదిగా గుండె, జీర్ణ వ్యవస్థలు దెబ్బతింటాయి.చివరికి ప్రాణాంతక పర్యవసానాలకు దారి తీయవచ్చు. అమెరికాలోని కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా సహా 32 రాష్ట్రాల్లో ఈ వ్యాధి సోకినవారు ఉన్నట్లు అంచనా.

# సుప్రీంను ఆశ్రయిస్తాం

### ఉమర్ ఖలీద్‌కు బెయిల్ నిరాకరణపై కపిల్ సిబల్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖలీద్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించిన నేపథ్యంలో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ ఈ అన్యాయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రాజకీయంగా తమకు హాని కలుగుతుందని భావించి, ఇలాంటి అంశాలను రాజకీయ పార్టీలు లేవనెత్తనపుడు, భారతదేశ ప్రజాస్వామ్యం ఎక్కడికి వెళుతోందని ఆయన ప్రశ్నించారు. ఖలీద్ తరపు న్యాయవాది ఏడుసార్లు వాయిదాలు కోరారని మాజీ సీజేఐ డి.వై.చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఈ అంశం సుప్రీంకోర్టు ముందున్నపుడు కేవలం రెండుసార్లే వాయిదా కోరారని చెప్పారు. "ఏండ్ల తరబడి కోర్టు తీర్పు ఇవ్వకపోతే, అందుకు లాయర్లను నిందిస్తున్నారు. ఇది కోర్టుల్లోని పరిస్థితి. మీరు బెయిల్ ఇవ్వాలనుకోకపోతే వెంటనే తిరస్కరించండి, ఎందుకు 20, 30సార్లు విచారణలు జరుపుతారు?" అని సిబల్ ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో ప్రశ్నించారు.

# ఆరుగురు తెలుగువారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

### రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
వినూత్న పద్ధతిలో బోధనతో విద్యార్థులకు సులభతరంగా పాఠాలు చెప్పడంతో పాటు వారిలో చదువుపై మక్కువ పెంచుతున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు దక్కాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడిక్కడ విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ముగ్గురు చొప్పున ఉపాధ్యాయులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పాఠశాల విద్యా విభాగంలో విశాఖపట్నంలోని పండిట్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ (17వ వార్డు) ఉపాధ్యాయురాలు మాధబత్తుల తిరుమల శ్రీదేవి, ఉన్నత విద్యా విభాగంలో ప్రొఫెసర్ జె విజయలక్ష్మి (స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ), మెండ దేవానంద కుమార్ (లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మైలవరం) పురస్కారాలు అందుకున్నారు. తెలంగాణ నుంచి కూడా ముగుర్గు ఉపాధ్యాయులకు పురస్కారాలు లభించాయి. దేశవ్యాప్తంగా పాఠశాల విద్యా విభాగంలో 45 మందికి, ఉన్నత విద్యా విభాగంలో 21 మంది ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యయ పురస్కారాలను రాష్ట్రపతి అందజేశారు.

# శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి లోయలోకి పడిన బస్సు
### 15 మంది మృతి.. 16 మందికి గాయాలు



**కొలంబో ప్రజా స్వేచ్ఛ**
: శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారు. ఈ విషయాన్ని పోలీసు అధికారి తెలిపారు. ఘటనకు సంబంధించి పోలీసు అధికారి ఫ్రెడ్రిక్ వూట్లర్ తెలిపిన వివరాల ప్రకారం.. "కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడంతో 15 మంది ప్రయాణీకులు అక్కడిక్కడే మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారు" అని ఫ్రెడ్రిక్ చెప్పారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢకొన్నది. ఆ తర్వాత బస్సు గార్డురెయిల్స్‌ను తాకి కొండపై నుంచి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని వూట్లర్ చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్టు స్థానిక మీడియా ఫుటేజీల్లో కనిపించింది..

# దండకారణ్యంలో మళ్లీ నెత్తుటి ధార

**-బస్తర్‌లో ఎదురుకాల్పులు**
**-ఆరుగురు మావోయిస్టులు మృతి**

**రాయ్ పూర్ -ప్రజా స్వేచ్ఛ**
దండకారణ్యంలో మళ్లీ నెత్తుటి ధార పారింది. బస్తర్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య శుక్రవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మొదలైన కాల్పులు ..సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ ఘటనలో మరికొందరు మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారు. భారీ వర్షాల కారణంగా కొంత



విరామం ఇచ్చిన తర్వాత బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులను లక్ష్యంగా చేసుకొని భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. నారాయణ్‌పూర్, దంతెవాడల మధ్య శుక్రవారం ఉదయం నుండి కాల్పుల మోత సాగుతోంది. అబుజమడ్ ఏరియాలోని అడవుల్లో కీలకమైన సమావేశం కోసం మావోయిస్టులు పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లు తమకు సమాచారం అందిందని సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. ఈ సమాచారం అందిన వెంటనే డ్రాగన్ రైజింగ్ గ్రూప్ (డిఆర్‌జి) సైనికులను అక్కడకు పంపారు. ఉదయం 9గంటల ప్రాంతంలో సైనికులు, మావోయిస్టుల మధ్య కాల్పులు ఆరంభమయ్యాయి. దీనిపై ఎస్‌పి గౌరవ్ రారు మాట్లాడుతూ, పోలీసులు వస్తున్న విషయం తెలియగానే నక్సలైట్లు అడవిలోకి వెళ్లిపోయారని..ఆ తర్వాత ఇరు పక్షాల నుండి కాల్పులు మొదలయ్యాయని చెప్పారు. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయన్నారు.

# టెక్ దిగ్గజాలకు ట్రంప్ 'విందు' బెదిరింపులు

**-అమెరికాలో మీ పెట్టుబడులు ఎంత? అంటూ నిలదీత**
**-శ్వేతసౌధంలో అధ్యక్షుడి విందుకు దిగ్గజాల హాజరు**
**-టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు అందని ఆహ్వానం**

**వాషింగ్టన్ ప్రజా స్వేచ్ఛ**
అమెరికాలో పెట్టుబడులే లక్ష్యంగా పలువురు టెక్ దిగ్గజాలకు ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌజ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సిఇఓలు హాజరయ్యారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిమ్‌కుక్, సుందర్ పిచాయ్, మార్క్ జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు. అయితే ట్రంప్ ఒకప్పటి మిత్రుడు, టెస్లా అధినేతకు మాత్రం ఆహ్వానం అందకపోవటం గమనార్హం. తనకు ఆహ్వానం అందిందనీ, తాను మాత్రం ఈ విందుకు




హాజరు కాలేకపోయానని మస్క్ వివరణ ఇచ్చారు. విందుకు పిలిచినట్టే పిలిచి అస్సలు అమెరికాలో మీరు పెట్టిన పెట్టుబడులు ఎంత అంటూ టెక్ దిగ్గజాలను ట్రంప్ నిలదీశారు. ఇతర దేశాల్లో పెట్టిన పెట్టుబడులు ఇక చాలించాలని, స్వదేశానికి తిరిగి రావాలని ఆయన తనదైన శైలిలో బెదిరించినట్లు సమాచారం.
'టిమ్.. అమెరికాలో యాపిల్ ఎంత పెట్టుబడులు పెట్టనుంది. అది చాలా పెద్ద మొత్తమే అయి ఉంటుందని నాకు తెలుసు. ఇన్నాళ్లూ మీరు బయట (ఇతర దేశాల్లో) పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి. ఎంత పెట్టుబడి పెడతారు?" అని యాపిల్ సిఇఓ టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు. దీనికి టిమ్ బదులిస్తూ.. '600 బిలియన్ డాలర్లు' అని చెప్పారు. భారత్‌లో యాపిల్ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ గత కొంత కాలంగా ఆ సంస్థపై ట్రంప్ ఒత్తిడి చేస్తోన్న విషయం తెలిసిందే. అయితే భారత్‌ను టార్గెట్‌గా చేసుకొనే విదేశాల్లో పెట్టుబడులు ఆపేయాలని ట్రంప్.. టిమ్‌ను ప్రశ్నించినట్టు విశ్లేషకులు చెప్తున్నారు. ఇక ట్రంప్ అడిగిన ఇదే ప్రశ్నకు మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ బదులిస్తూ.. '600 బిలియన్ డాలర్లు' ఇన్వెస్ట్ చేయనున్నట్టు చెప్పారు. రాబోయే రెండేండ్లలో 250 బిలియన్ డాలర్లు అమెరికాలో పెట్టుబడులు పెట్టబోతున్నామని గూగుల్ సిఇఓ సుందర్ పిచాయ్ తెలిపారు. ఏటా 80 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడతామని మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్యనాదెళ్ల బదులిచ్చారు. టెక్ దిగ్గజాల సమాధానాలకు ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడులు చాలా పెద్ద మొత్తమనీ, వీటితో పెద్ద ఎత్తున ఉద్యోగలు సృష్టించొచ్చని వారిని అమెరికా అధ్యక్షుడు అభినందించారు.

# ప్రధాని సౌదీ పర్యటన ఖర్చు ఆర్‌టీఐ దరఖాస్తు ద్వారా వెల్లడి

### 12 గంటల కోసం రూ.15 కోట్ల ఖర్చు!

**న్యూఢిల్లీ: -ప్రజా స్వేచ్ఛ**
ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన కోసం జరుగుతున్న ప్రజాధనం దుర్వినియోగంపై తాజా వివాదం రాజుకుంది. 'కేవలం 12 గంటల కోసం ప్రధాని మోదీ సౌదీ పర్యటనకు రూ. 15 కోట్లు ఖర్చు అయింది' అని సమాచార హక్కు చట్టం ద్వారా వెల్లడైంది. మహారాష్ట్రకు చెందిన సమాచార హక్కు(ఆర్‌టీఐ) కార్యకర్త అజయ్ బసుదేవ్ బోస్ అడిగిన ప్రశ్నకు జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ ఈ మేరకు సమాధానమిచ్చింది. గంటకు 1.25 కోట్ల



చొప్పున ఖర్చు పెట్టారంటే గుండె మండుతోందని, కేవలం 12 గంటల కోసం మొత్తం హోటల్‌ని రూ. 10.2 కోట్లకు బుక్ చేశారని, ఇది దేశానికి భారీ నష్టమేనని కాంగ్రెస్ తన పోస్టులో పేర్కొంది.ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రధాని మోదీ తన సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్నారు. ఇందుకు అయిన ఖర్చు రూ. 15.54 కోట్లు అని ఆర్‌టీఐ జవాబు పేర్కొంది. ఇందులో కేవలం హోటల్ బుకింగ్‌ల కోసమే రూ. 10.2 కోట్లు ఖర్చయింది. జెడ్డాలో కొన్ని గంటలు ఉన్నందుకు ఇంత భారీ స్థాయిలో ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేయడం అసాధారణమని ఆర్‌టీఐ కార్యకర్త బోస్ విలేకరుల వద్ద వ్యాఖ్యానించారు. హోటల్ బుకింగ్‌ల కోసం రూ.10 కోట్ల మేరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయడం దిగ్భ్రాంతికరమని ఆయన చెప్పారు. ఈ ఆడంబరాలపై మోదీని ఎవరైనా ప్రశ్నించగలరా అని ఎక్స్‌లో ఆయన ప్రశ్నించారు.

## దేశంలో భారీ ఉగ్రకుట్రకు ప్లాన్..

(మొదటి తరువాయి)

34 వాహనాల్లో 400 కిలోల RDX పేలుడు పదార్థాలను సిద్ధం చేసినట్లు బెదిరించారు. అనంత చతుర్దశి సందర్భంగా దాదాపు కోటి మందిని చంపేస్తామంటూ హెచ్చరించారు. ఈ ఉగ్ర బెదిరింపులతో ముంబై పోలీసులు హై అలర్ట్ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భద్రతను పెంచినట్లు ముంబై పోలీసులు తెలిపారు. లష్కరే జిహాదీ అనే సంస్థ నుంచి ఈ బెదిరింపులు వచ్చినట్లు వెల్లడించారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

(మొదటి తరువాయి)

ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

(మొదటి తరువాయి)

ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీలోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.

## చైనా చీకట్లలోకి భారత్, రష్యా..

(మొదటి తరువాయి)

పరిణామాలు ట్రంప్‌కు కంటగింపుగా మారాయి. అందుకు ఈ మూడు దేశాలను ఎత్తిపొడుస్తూ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'భారత్, రష్యా దేశాలను తాము వక్రబుద్ధి కలిగిన చైనాకు కోల్పోతున్నట్లు అనిపిస్తోంది. చైనా చీకటి వలయంలోకి ఆ దేశాలు వెళ్తున్నాయి. ఆ మూడు దేశాలు కలిసిమెలిసి కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. కాగా చైనాను నియంత్రించాలంటే భారత్ తమకు సరైన భాగస్వామి అని అమెరికా మొదటి నుంచి భావిస్తూ వస్తోంది. అందుకే రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌లు అన్న తేడా లేకుండా ఎవరు అమెరికా అధ్యక్షులైనా భారత్‌తో మైత్రి బంధాన్ని కొనసాగిస్తూ వచ్చారు. ఆఖరికి డొనాల్డ్ ట్రంప్ కూడా తొలిసారి అధ్యక్షుడు అయినప్పుడు భారత్‌తో మంచి సంబంధాలనే కొనసాగించారు. కానీ రెండోసారి అధ్యక్షుడైన తర్వాత అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.


## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

(మొదటి తరువాయి)

యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్థరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

(మొదటి తరువాయి)



అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

(మొదటి తరువాయి)

రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీపడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటూ.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాటు

(మొదటి తరువాయి)

నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ఃః÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు- చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

(మొదటి తరువాయి)

కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు- ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు.

## సంపాదకీయం

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు.

# గణేశ్ ఉత్సవాలంటే గుర్తొచ్చేది ఖైరతాబాద్ వినాయకుడే

## 71 ఏండ్లుగా నిరంతరాయంగా పెట్టడం గొప్ప విషయం

## మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నది తెలంగాణే : సీఎం రేవంత్‌రెడ్డి

## ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ**
దేశంలోనూ, తెలంగాణలోనూ గణేశ్ ఉత్సవాలంటే గుర్తొచ్చేది ఖైరతాబాద్ వినాయకుడే అనీ, దేశమంతటా చర్చించుకునే స్థాయిలో ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీని అభినందిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్ బడా గణపతిని సీఎం దర్శించుకున్నారు. ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 ఏండ్లు పూర్తిచేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వట్లేదని గుర్తుచేశారు. గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని నొక్కి చెప్పారు. ఉత్సవాల నిర్వహణలో తలెత్తే సమస్యలను తెలుసుకుంటూ, అధికారులను సమన్వయం చేసుకుంటూ, పరిష్కరించుకుంటూ ముందుకెళ్లామని చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ మహానగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. నిమజ్జనాలకు ఇబ్బంది కలుగకుండా ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు.


# చేతబడి అనుమానంతో.. మహిళను చంపిన గ్రామస్తులు



**లక్నో ప్రజా స్వేచ్ఛ**
భార్యాభర్తలు చేతబడి చేస్తున్నట్లు గ్రామస్తులు అనుమానించారు. వారి ఇంట్లోకి చొరబడి ఆయుధాలతో దాడి చేశారు. మహిళ మరణించగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్ర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఓబ్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్సోయి గ్రామానికి చెందిన 57 ఏళ్ల బాబూలాల్ ఖర్వార్, 52 ఏళ్ల రాజ్‌వంతి భార్యాభర్తలు.కాగా, ఈ దంపతులు చేతబడి చేస్తున్నట్లు గ్రామస్తులు అనుమానించారు. గురువారం సాయంత్రం గులాబ్ అనే గ్రామస్తుడు మరికొంత మందితో కలిసి వారి ఇంటికి వచ్చాడు. చేతబడి, మంత్రవిద్యలు చేస్తున్నారన్న అనుమానంతో పదునైన ఆయుధాలతో ఆ దంపతులపై దాడి చేశాడు. దీంతో రాజ్‌వంతి అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త బాబూలాల్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు. మహిళను హత్యచేసిన నిందితుడు గులాబ్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఉక్రెయిన్‌కు సహకరించే వారినీ లక్ష్యంగా చేసుకుంటాం..

## పుతిన్ హెచ్చరిక



**మాస్కో ప్రజా స్వేచ్ఛ**
ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించే దేశాలను లక్ష్యంగా చేసుకుంటామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న ఈ యుద్ధ సమయంలో తమకు వ్యతిరేకంగా నిలిచే దేశాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా చేసుకునే అధికారం తమకు ఉంటుందన్నారు. ఇప్పటికీ మాస్కోలో శాంతి చర్చలు నిర్వహించేందుకు సిద్ధమని ప్రతిపాదించారు.వ్లాడివోస్తోక్‌లో జరిగిన ఆర్థిక వేదిక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌లో విదేశీ దళాల మోహరింపును రష్యా తన జాతీయ భద్రతకు ప్రత్యక్ష ముప్పుగా పేర్కొంటూ వస్తోంది. రష్యా ఏదైనా ఒప్పందాన్ని పూర్తిగా పాటిస్తుందని అన్నారు. 26 దేశాల ఐరోపా నేతలు బుధవారం పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమావేశమైన నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.


# తండ్రి పాలసీలు. కొడుకులకు కోట్లు!

## గడ్కరీ ఈ-20 పాలసీపై కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
దేశంలో ప్రవేశపెట్టిన ఇథనాల్-పెట్రోల్ పాలసీపై కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీ లక్ష్యంగా కాంగ్రెస్ గురువారం విమర్శలు గుప్పించింది. ఈ పాలసీని తండ్రి గడ్కరీ ప్రవేశపెట్టగా, ఆయన కుమారులు దాని ద్వారా విస్తృత ప్రయోజనం పొందుతున్నారని, ఈ వివాదాస్పద ప్రయోజనంపై విచారణకు ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా డిమాండ్ చేశారుపెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలపాలన్న జాతీయస్థాయి పాలసీని కేంద్రం ప్రవేశపెట్టడంతో గడ్కరీ కుమారులు నిఖిల్, సారంగ్‌లు ఈ ప్రాజెక్టులను చేపట్టారని, ఇవి గణనీయమైన అభివృద్ధిని సాధించాయని ఆయన ఆరోపించారు. ఏడాది వ్యవధిలోనే వీరి ఒక కంపెనీ ఆదాయం 18 కోట్ల నుంచి 523 కోట్లకు, మరో కంపెనీ 37 కోట్ల నుంచి 638 కోట్లకు పెరిగిందని ఆయన విమర్శించారు.

# భార్యను చంపి..17 ముక్కలు



**ముంబై ప్రజా స్వేచ్ఛ**
భార్యను చంపి 17 ముక్కలుగా కోశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న తాహ అనే వ్యక్తిని మహారాష్ట్రలోని భివాండి పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 30న ఈద్గా రోడ్‌లో ఆమె తల దొరికింది. అంతకు ముందు తన కూతురు కనిపించడం లేదని మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. డ్రోన్లు, ఫైర్ బ్రిగేడ్ల సాయంతో మృతురాలి మిగతా శరీర భాగాల కోసం పోలీసులు వెతుకుతున్నారు ఆమె హత్యకు వాడిన ఆయుధాన్ని, ఘటనా స్థలాన్ని ఇంకా గుర్తించలేదని సీనియర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. ఈ ఘటనపై నిందితుడు మిశ్రమ ప్రకటనలు చేస్తుండటంతో విచారణ కోసం రెండు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. భార్యభర్తల మధ్య ఏమైనా గొడవలున్నాయా లేక ఈ హత్య వెనుక వేరే ఉద్దేశాలు ఏమన్నా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది.


# అంతరిక్షంలో చిక్కుకున్నానని 6 లక్షలు కాజేశాడు!

## రొమాన్స్ స్కామ్‌లో 80 ఏళ్ల వృద్ధురాలు

**టోక్యో -ప్రజా స్వేచ్ఛ**
ఉత్తర జపాన్‌లో 80 ఏళ్ల వృద్ధురాలిని ఓ వ్యక్తి మోసం చేసి రూ.6 లక్షలు కొట్టేశాడు. హొక్కాయిడోలోని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు జూలైలో ఓ వ్యక్తిని సామాజిక మాధ్యమాల్లో కలిశారు. తాను వ్యోమగామిగా పని చేస్తున్నానని ఆ వ్యక్తి ఆమెకు చెప్పాడు. క్రమంగా తనపై ఆమెకు నమ్మకం పెరిగేలా చేశాడు. రొమాన్స్ స్కామ్‌లోకి దించాడు.ఓ రోజు ఆమెతో మాట్లాడుతూ, “నేను ఇప్పుడు అంతరిక్షంలో ఉన్నాను” అని చెప్పాడు. తనకు ఆక్సిజన్ అత్యవసరమని తెలిపాడు. ఆక్సిజన్ కొనడానికి డబ్బులు ఇవ్వాలని కోరాడు. ఆన్‌లైన్‌లో తనకు డబ్బులు పంపించాలని చెప్పాడు. తమ మధ్య నిజాయితీతో కూడిన మానసిక అనుబంధం ఉందని నమ్మిన ఆమె అతనికి రూ.6 లక్షలు పంపించారు.

# ప్రయివేటు బడుల్లో పిల్లలు పెరగడానికి కారణం మీరా నేనా?





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిం

- టీచర్లకు ముఖ్యమంత్రి సూటి ప్రశ్న
- పేదల తలరాతను మార్చేది చదువొక్కటే
- విద్యార్థులకు నమ్మకం కలిగించేలా పనిచేయాలి
- విద్యను వ్యాపారంగా మార్చిన బీఆర్ఎస్
- కేజీ టు పీజీ అమలైందా?
- విదేశాల్లో అధ్యయనం కోసం ఏటా 200 మంది టీచర్లను పంపుతాం
- పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేలా టీఈపీ
- మీరు బాగా పనిచేస్తే మళ్లీ అధికారం మనదే
- ఉత్తమ టీచర్లకు అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

'రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 11 వేల ప్రయివేటు పాఠశాలల్లో 34 లక్షల మంది చదువుకుంటున్నారు. దీనికి కారణం మీరా నేనా?' అని సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయుల్ని ప్రశ్నించారు. ప్రభుత్వ బడులపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశ్వాసం, నమ్మకం కలిగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి ఉపాధ్యాయులు, ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారున్నారని చెప్పారు. టీచర్లకు జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదనీ, మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరమున్నదని తెలిపారు. దానికోసమే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించామనీ, ఏటా రూ.130 కోట్ల నిధుల్ని కేవలం స్కూల్స్ నిర్వహణ కోసం మంజూరు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. విద్యాశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, యోగానంద్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్‌చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, విద్యాశాఖ కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఐఏఎస్ అధికారులు శ్రీదేవసేన, కృష్ణఆదిత్య, నవీన్‌నికోలస్, హరితతోపాటు విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు పంచేందుకు భూముల్లేవనీ, కేవలం చదువొక్కటే పేదల తలరాతను మార్చి, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు కూడా తినాలనీ, అప్పుడే భోజనంలో నాణ్యత తెలుస్తుందన్నారు. ఫుడ్ పాయిజన్ వంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని చెప్పారు. గతంలో ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గేదనీ, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రస్తుత విద్యాసంవత్సరంలో మూడు లక్షల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని వివరించారు. దీనిలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. పేద పిల్లలు ప్రయివేటు పాఠశాలలకు ఎందుకెళ్లాలని ప్రశ్నించారు. ఆ చదువులు ప్రభుత్వ బడుల్లో చెప్పలేమా? అని అడిగారు.

## విద్యాశాఖను నేనే పర్యవేక్షిస్తా

గతంలో ముఖ్యమంత్రులు రెవెన్యూ, ఆర్థిక, నీటిపారుదల శాఖలను పర్యవేక్షించే వారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. కానీ తాను విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. కొందరు విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలంటూ తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం తానే చేస్తానన్నారు. గడచిన పదేండ్లలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందనీ, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అని చెప్పిన ఆనాటి పాలకులు దాన్ని అమలు చేశారా?అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదనీ, 2017లో మాత్రమే ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 55 రోజుల్లో 11 వేల టీచర్ల పోస్టుల్ని భర్తీ చేశామని తెలిపారు.

## ఓయూ మూతపడే పరిస్థితి

బీఆర్ఎస్ హయాంలో విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారనీ, ఆనాటి ప్రజాప్రతినిధులు ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ పోస్టులను నియమించకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేశారనీ, ఓ దశలో ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) మూతపడే పరిస్థితికి వచ్చిందనీ, కేయూ కళావైభవం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలనే ఆలోచన కూడా ఆనాటి పాలకులకు చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టామన్నారు. గతంలో ఏనాడైనా గురుపూజోత్సవానికి సీఎం వచ్చారా అని అడిగారు.

## అధ్యయనం కోసం విదేశాలకు ఉపాధ్యాయులు

విద్యలో ప్రపంచంతో పోటీపడేలా విధానాలు రూపొందించాల్సి ఉందని సీఎం చెప్పారు. దానికోసం విద్యారంగాన్ని అధ్యయనం చేసేందుకు ఏటా 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపిస్తామన్నారు. సింగపూర్, వియత్నాం, జపాన్, ఫిన్‌లాండ్ దేశాలకు పంపిస్తామని తెలిపారు. అలాగే రాష్ట్రానికి నూతన విద్యావిధానం ఉండాలని అభిప్రాయపడ్డారు. దీనికోసం ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు అధ్యక్షతన కమిటీని నియమించామని చెప్పారు. పేద పిల్లల విద్యాపునాదుల్ని బలంగా నిర్మించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని గుర్తుచేశారు. చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు, వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ అవసరమనీ, దానికోసమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలు, స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయివంటి మత్తులో పడకుండా చూడాల్సిన బాధ్యత టీచర్లపై ఉందనీ, వాటిపై ఉక్కుపాదం మోపేందుకే ఈగల్‌ఫోర్స్‌ను తెచ్చామని వివరించారు. తెలంగాణను పునర్నిర్మాణంలో అందరూ కలిసిరావాలని కోరారు. ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేస్తే, మళ్లీ తామే అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బడిని గుడిగా మారుస్తున్నారు యోగితారాణా

రాష్ట్రంలో అనేకమంది ఉపాధ్యాయులు బడిని గుడిగా మారుస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి మంచి సమాజాన్ని నిర్మాణానికి కృషి చేస్తున్నారని ప్రసంశించారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తూనే, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

# ఉపాధ్యాయులు చూపే మార్గమే విద్యార్థుల జీవితానికి పునాది

-చేవెళ్ల ఎసిపి కిషన్ గౌడ్

-కస్తూర్బా గాంధీ పాఠశాలలో నోటు బుక్స్, బిస్కెట్స్ అందించిన మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి

-కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ..!



**చేవెళ్ల , ప్రజా స్వేచ్ఛ ...**

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు నోట్ బుక్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ... మన జీవితంలో తల్లిదండ్రుల... తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేన్నారు. వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదన్నారు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగుతుందని వివరించారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం రోజున మన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజని వెల్లడించారు. దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు. అంతేకాదు ఎన్నో గొప్ప రచనలతో, మాటలతో ఆయన దేశంలోని ప్రజలను ప్రభావితం చేశారని గుర్తు చేశారు. మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించమని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే, వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత గురువులే ప్రముఖ పాత్రను పోషిస్తారని తెలిపారు. మంచి, చెడు చెప్పి... బతుకు బండిని లాగేందుకు అవసరమైన విషయాలను బోధిస్తారని వివరించారు. కొన్నిసార్లు తిట్టి కొన్ని బుజ్జగించి పాఠాలు నేర్పిస్తారని

ఈ సమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓ మంచి మనిషిగా తీర్చిదిద్దుతారని స్పష్టం చేశారు . అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని కొనియాడారు. అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంటాయని ఈ సందర్భంగా చెప్పారు. తమకు ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారని అన్నారు.కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.మంచినీటి సమస్య,ప్లే గ్రౌండ్ లేదని చెప్పగా త్వరలోనే మంచినీటి సమస్యను, ప్లే గ్రౌండ్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మాజీ జడ్పీటీసీ మాలతీ కృష్ణా రెడ్డి హామీ ఇచ్చారు.అలాగే చిల్డ్రన్స్ పార్కు ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మారెడ్డి(జే ఎల్ ఆర్), నత్తి కృష్ణారెడ్డి(ఎన్ కే ఆర్ ), కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.

# వనపర్తికి హాకీ టవర్స్, స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయండి...!!


- కేంద్రమంత్రి మన్సుక్ మండవీయాను కోరిన మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి
- సముఖంగా స్పందించిన కేంద్రమంత్రి.. త్వరలో హాకీ టవర్, స్విమ్మింగ్ పూల్ మంజూరు



**వనపర్తి జిల్లా,ప్రజా స్వేచ్ఛ ...**

వనపర్తి నియోజకవర్గంలో హాకీ, టవర్, స్విమ్మింగ్ పూల్ ను కేంద్ర నిధులతో ఏర్పాటు చేయాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుక్ మండవీయను రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి కోరారు. ఖేలో ఇండియా పోటీలను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం మన్సుక్ మండవీయను కలిసిన వీరు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రీడాకారులకు ప్రోత్సాహం, స్టేడియంల అభివృద్ధి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ.. తెలంగాణలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం కల్పించి రాటు దేల్చితే.. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం ఎప్పటి నుంచే హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ హాకీ టవర్, స్విమ్మింగ్ పూల్ కేంద్రం నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరారు. సుముఖంగా స్పందించిన కేంద్రమంత్రి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ధరణి దోపిడీకి అడ్డున్నారనే వీఆర్ఏ వ్యవస్థ రద్దు






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-ధరణి దోపిడీకి అడ్డున్నారనే వీఆర్ఏ వ్యవస్థ రద్దు**
**-కాళేశ్వరం కూలిందని బీఆర్ఎస్‌ను రద్దు చేసుకున్నారా?**
**-ఆ పాలకులు కొల్లగొట్టిన భూములు బయటికి తీయండి**
**-ప్రజల సమస్యలకు పరిష్కారం చూపండి : జీపీవోలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ , ప్రజా స్వేచ్ఛ
ఒకరిద్దరు తప్పులు చేస్తే గ్రామ పాలనా వ్యవస్థనే రద్దు చేసిన బీఆర్ఎస్ పాలకులు.. నిర్మించిన కాళేశ్వరం కూలిపోతే ఆ పార్టీని రద్దు చేసుకున్నారా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేవలం ధరణి పేరుతో భూములు కొల్లగొట్టేందుకు అడ్డుకున్నందుకే గ్రామపాలనా వ్యవస్థలో కీలకమైన వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారని ఆయన విమర్శించారు. ఇంట్లోకి ఎలుక వస్తే ఆ ఎలుకను బయటికి పంపిస్తారే తప్ప ఆ ఇంటిని తగులబెట్టుకోరన్నారు. వీఆర్వో వ్యవస్థను రద్దు చేయాలని ముందే నిర్ణయించుకుని చంపే ముందు కుక్కను పిచ్చి కుక్కలా చిత్రీకరించినట్టు ప్రజల్లో వీఆర్వో వ్యవస్థ పట్ల విపరీతమైన దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. ఆ మచ్చను తొలగించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పాలకుల భూముల భాగోతాన్ని బయటికి తేవాలనీ, గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నూతనంగా నియమితులైన 6,860 మంది గ్రామపాలనాధికారుల నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంలోనూ రెవెన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించారని అభినందించారు. కొమురం భీం నుంచి 2023 ఎన్నికల వరకు జరిగిన అనేక పోరాటాలు తెలంగాణలో భూమి చుట్టూనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్, జమీన్, జంగిల్, భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగించిన పోరాటాలు, వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి లాంటి యోధుల తిరుగుబాటు అంతా భూమి కోసమేనని తెలిపారు. వెదిరె రాంచంద్రారెడ్డి వేలాది ఎకరాల భూమి పంపిణీతో పోచంపల్లి భూదాన్ పోచంపల్లిగా పేరుగాం చిందన్నారు. దున్నేవానిదే భూమి అని నినదించిన నక్సలైట్ల పోరాటంతో నాటి ముఖ్య మంత్రి పి.వి.నర్సింహారావు, నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఒప్పించి వ్యవసాయ భూములపై సీలింగ్ తెచ్చి 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలు పోడు వ్యవసాయం కోసం పంపిణీ జరిగిందని చెప్పారు. తెలంగాణలో భూమిని చెరబట్టి ఆధిపత్యం చేయాలనుకున్న ప్రతి సందర్భాల్లో అలాంటి వారిని దిగంతాలకు తరిమికొట్టిన పోరాట చరిత్ర ప్రజలకుందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణి నుంచి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయంగా భూభారతి చట్టాన్ని తెచ్చి నిబంధనలు రూపొందించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు భూసమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుపడి ఆ నెపాన్ని రెవెన్యూ వ్యవస్థ మీదికి నెట్టడంతో ప్రజలు కోపోద్రిక్తులైన ఇబ్రహీంపట్నం హత్యలు, సిరిసిల్ల నిరసనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉదహరించారు. అయితే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో గ్రామ రెవెన్యూ సిబ్బంది లేని లోటును ప్రజా ప్రభుత్వం గుర్తించిందని సీఎం చెప్పారు. పథకాలు ప్రజలకు మెరుగ్గా అందించేందుకు గ్రామపాలనాధికారులు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. అదే సమయంలో రెవెన్యూ సిబ్బందిపై గత పాలులు చేసిన దుష్ప్రచారాన్ని, తనకు పాలన చేతకాదని చేస్తున్న ఆరోప ణలను తిప్పికొట్టాలని జీపీవోలకు సూచించారు. ధరణి పేరుతో జరిగిన దోపిడీలను ప్రజలకు వివరించాలన్నారు.

**ఉగాది నాటికి 7 వేల మంది సర్వేయర్లు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

సర్వేయర్ల నియామకం ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టబోతున్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 318 మంది సర్వేయర్లుకు అదనంగా 800 మందిని నియమించడమేగాక 7,000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను వచ్చే ఉగాదిలోగా భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణిని తొలగించి భూభారతి చట్టాన్ని తెచ్చినట్టు వెల్లడించారు. ప్రజల నుంచి ఒక్క రూపాయి వసూలు చేయకుండా 8.65 లక్షల దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో సాదాబైనామాలపై సుమారు 9.26 లక్షల దరఖాస్తులను పరిష్కరించలేదనీ, పైగా కోర్టుల్లో కేసులు నమోదయ్యాయని విమర్శించారు. వారం రోజుల క్రితం కోర్టులో సాదాబైనామాలపై స్టేను తొలగించేలా ప్రయత్నించి సఫలమయ్యామని తెలిపారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, తాజా దరఖాస్తులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతేగాక సుమారు 3 దశాబ్దాలుగా వివిధ ప్రాజెక్టులకు జరిగిన భూసేకరణలో ఇంకా రైతుల పేర్లు పహాణీల్లో ఉండిపోయాయనీ, ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీనాటికి అన్ని గ్రామాల వారీగా జమాబందీ మేరకు అప్పటి వరకు జరిగిన క్రయవిక్రయాలను హక్కులను వివరించేలా ప్రకటన జారీ చేస్తామన్నారు. దీని హార్డ్‌కాపీలు ప్రతి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, భూపరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్ పర్సన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ లో నీటి సమస్య తీర్చిన ప్రజానాయకులు డీవీఆర్,ఆగిరెడ్డి

**-సమస్య ఉందని తెలుపగానే స్పందించిన చేవెళ్ల పీఏసిఏస్ ఛైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి**
**స్వంత నిధులతో మల్కాపూర్ మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారం**
**-మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటారు ఆన్ చేసి నీటి సరఫరా చేయడంతో వారికి అభినందనలు తెలిపిన మైనారిటీ నాయకులు**



చేవెళ్ళ , ప్రజా స్వేచ్ఛ ...
చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ మైనార్టీ బస్తీలో మంచి నీటి సమస్య తీర్చారు ఇద్దరు నాయకులు. తమకు మంచి నీటి సమస్య ఉందని మల్కాపూర్ వార్డుకు చెందిన మైనారిటీలు చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర సమత వెంకటరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచి శైలజా ఆగిరెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. స్వంత ఖర్చులతో బోరు వేయించి మంచినీటి సమస్య తీర్చారు. కొత్తగా బోరు వేయించి మోటారు కూడా బిగించారు. శుక్రవారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటారు ఆన్ చేసి నీటి సరఫరా ప్రారంభించారు. గ్రామస్థులు దేవర వెంకట్ రెడ్డి బండారు ఆగిరెడ్డిలను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, మకుదుం, ఇక్రమ్, జాఫర్, ఉమర్, యూసఫ్, మజర్, జమీల్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డూ వేలం పాటలో 55,116 కు సొంతం చేసుకున్న అడ్వకేట్ అపర్ణ ముత్తుముల



సనత్ నగర్ , ప్రజా స్వేచ్ఛ...
రవీందర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు అంగరంగ విభవంగా జరిగాయి ఈ సందర్భంగా గణనాథుని లడ్డు వేలం పాటలో పోటా పోటీగా కాలనీకి చెందిన అడ్వకేట్ సర్టిఫైడ్ యోగ తెరపిస్ట్ అపర్ణ ముత్తుముల 55,116 లకు సొంతం చేసుకుంది రవీంద్ర నగర్ కాలనీ ప్రెసిడెంట్ టి విజయ సింగ్ ప్రత్యేక అభినందనలు తెలిపి లడ్డూని ఆమెకు అందజేశారు ఈ సందర్భంగా అపర్ణ ముత్తుముల మాట్లాడుతూ ముందుగా నాకు లడ్డు వేలం పాటలో అవకాశం కల్పించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే ఈ సంవత్సరం లడ్డూని వేలం పాటలో సొంతం చేసుకున్నామని గణనాథుడు అందరిని చల్లగా చూడాలని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో రవీందర్ నగర్ కాలనీ అసోసియేషన్ సెక్రటరీ రమణారెడ్డి, ట్రెజరర్ పి రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి రావు, జాయింట్ సెక్రటరీ హనుమంతు, అడ్వైజర్ నీలం రమేష్, చీఫ్ పాట్రన్స్ రేపాల సత్యనారాయణ, వెలుముల రాంరెడ్డి, ఎంవిపిఎస్ ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, కల్చరల్ సెక్రటరీ యాదవ్, సభ్యులు సంతోష్, రవీందర్, సాగర్, భీమా, దేవమని, కాలనీ మహిళలు సరిత, జ్యోతి, కవిత, రాధిక, రత్న, సుజాత, నీలిమ, ప్రియాంక, శోభ, లక్ష్మి ,పద్మిని ,సత్యవతి, తదితరులు పాల్గొన్నారు

## నేడు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం.

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. హరికిషన్ గౌడ్.**

మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ...
నేడు మహేశ్వరం మండల కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవం జరుగుతుందని మహేశ్వరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. హరికిషన్ గౌడ్ ఒక ప్రకటనలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్, శావ్లి, జస్టిస్ విజయసేన్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## కొండ భీమనపల్లి చెరువులో గణేష్ నిమజ్జనం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ అధికారులు



దేవరకొండ / ప్రజా స్వేచ్ఛ
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి చెరువులో శుక్రవారం గణేష్ నిమజ్జనం దగ్గరుండి ప్రభుత్వ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి ఎంపీడీవో డానియల్ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ ఏఈ రాజు ఆర్ ఐ వెంకటరెడ్డి పోలీస్ అధికారులు మున్సిపల్ సిబ్బంది గజ ఈతగాళ్లు హెల్త్ డిపార్ట్మెంట్స్ వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డివిజన్ లోని సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో ఎంపీకి వినతిపత్రం అందజేత



గ్రేటర్ హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ ...
డివిజన్ లోని సమస్యలు పరిష్కరించాలనిశామీర్ పేట్ లోని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1,చైతన్య నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని,కాలనీ సంక్షేమ సంఘం భవనాలు నిర్మించాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎం.పీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎం.పీ అతి త్వరలోనే డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1అధ్యక్షులు కృష్ణారెడ్డి, చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి,మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి,పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ శివకుమార్ ప్రధాన కార్యదర్శి వెంకట్రాం రెడ్డి,యాదయ్య,ట్రెజరర్ చంద్రశేఖర్ రెడ్డి,రాజేశ్వర్ కోశాధికారి,పి రాజేందర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ.జీ.కుమార్ స్వామి అడ్వైజర్ మాధవరం అంజల్ రావు,కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి,మాధవరం అంజల్ రావు,తిప్పర్తి,అంజన్ రెడ్డి, కాలనీ సభ్యులు షణ్ముఖ, రాఘవేందర్,సుమంత్ రెడ్డి,ఆదర్శ రెడ్డి,లోకేష్ కుమార్,వర్షిత్ రెడ్డి,అక్షిత్ రెడ్డి, షియాంశ్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష



మెదక్ జిల్లా , ప్రజా స్వేచ్ఛ...
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు శుక్రవారం వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా కోమాటూరు నిమజ్జన పాయింట్‌ను సందర్శించిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, ప్రశాంతంగా జరగడానికి చేపట్టిన చర్యలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మురళి, పోలీసు సిబ్బంది విభజన, ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహం నియంత్రణ, రక్షణ సిబ్బంది ఏర్పాటు వంటి వివరాలను ఎస్పీ గారికి తెలియజేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు వచ్చే సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు అంబులెన్స్, రక్షణ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరగడానికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# బిజినెస్

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

### 2.15 శాతం వాటా విక్రయం




**బెంగళూరు -05సెప్టెంబర్-నేటి భారత్.**
ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హెూల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

## బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**బెంగళూరు, -05సెప్టెంబర్-నేటి భారత్.**
బంగారం కేవలం అలంకరణ వస్తువుగా మాత్రమే కాకుండా.. పెట్టుబడి మార్గంగానూ మారింది. ఆదాయం ఎక్కువగా ఉన్న వారు బంగారం వైపే మొగ్గుచూపుతున్నారు. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో బంగారం ధరలు గత కొద్దిరోజుల నుంచి పెరుగుతూ వచ్చాయి. అయితే, శుక్రవారం మాత్రం పసిడి ప్రియులకు ఊరట లభించింది. 24, 22, 18 క్యారెట్ల బంగారం ధరలు తగ్గాయి.




**బంగారం ధరలు ఇలా..**
గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. (గురువారం) హైదరాబాద్ మహా నగరంలో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,860 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,650 దగ్గర అమ్ముడయ్యింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,140 దగ్గర ట్రేడ్ అయింది. నిన్న 18, 22, 24 క్యారెట్ల బంగారంపై రూ.10లు తగ్గింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,850 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,640 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,130 దగ్గర ట్రేడ్ అవుతోంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**
పసిడి కంటే వెండి ధరలు నిలకడగా తగ్గుతూ వస్తున్నాయి. బంగారం పెరగటం, తగ్గటంతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు తగ్గుతూ వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర రూ.13,700ల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర రూ.1,37,000 దగ్గర ట్రేడ్ అయింది. నిన్న మాత్రం 100 గ్రాములపై రూ.10, కేజీపై రూ.100లు తగ్గింది. ఈరోజు 100 గ్రాముల వెండి ధర రూ.13,690 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర రూ.1,36, 900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

**ప్రధాన నగరాల్లో బంగారం ధర ( 24 క్యారెట్స్, 1 గ్రామ్)**
చెన్నై- రూ.10,686
ముంబై- రూ.10,686
ఢిల్లీ- రూ.10,701
కోల్‌కతా- రూ.10,686
బెంగళూరు- రూ.10,686
పూణె- రూ.10,686


## టీవీఎస్ హైపర్ స్కూటర్. ప్రారంభ ధర రూ.1.19 లక్షలు




**బెంగళూరు, -05సెప్టెంబర్-నేటి భారత్.**
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ మార్కెట్లోకి మరో స్కూటర్‌ను పరిచయం చేసింది. హైపర్ స్కూటర్ మాడల్ ఎంటార్క్ 150ని ప్రవేశపెట్టింది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.19 లక్షలు కాగా, గరిష్ఠ ధర రూ.1.29 లక్షలు. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి.149.7 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్‌లో లెడ్ డీఆర్ఎల్ఎస్, డిస్క్ బ్రేక్, సింగిల్ చానెల్ ఏబీఎస్ కంట్రోల్, సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగిన ఈ స్కూటర్ గంటకు 104 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

## ధోనీ అద్భుతమైన వ్యక్తి.. ఐపీఎల్‌లో విలువైన సలహాలు ఇచ్చాడు..!

**-05సెప్టెంబర్-నేటి భారత్.**
'కూల్ కెప్టెన్'గా మనందరికీ తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ యువతరానికి మార్గదర్శకుడు కూడా. మైదానంలో వ్యూహాలు పన్నడంలో దిట్ట అయిన మహీ భాయ్ ప్రస్తుతం ఎంతోమంది కుర్రాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. తనకు కూడా ధోనీ అంటే ఎంతో గౌరవమని, అతడు అద్భుతమైన వ్యక్తి అని అంటున్నాడు దక్షిణాఫ్రికా క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ . ఐపీఎల్ 18వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడిన ఈ యువకెరటం తాలాతో తన అనుభవాలను పంచుకున్నాడు. వెటరన్ ప్లేయరతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడంతో పాటు అతడి నుంచి నేర్చుకున్న విషయాలను ప్రస్తావించాడీ సీఎస్కే స్టార్.ఈమధ్యే ఆస్ట్రేలియాపై మెరుపు సెంచరీతో చరిత్ర సృష్టించిన బ్రెవిస్ టీ20ల్లో కొత్త సంచలనంగా అవతరించాడు. జూనియర్ డివిలియర్స్ ట్యాగ్‌తో రెచ్చిపోతున్న ఈ చిచ్చరపిడుగు శుక్రవారం ధోనీతో తన అనుబంధం




గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు. తమ దేశపు దిగ్గజం డివిలియర్స్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన బ్రెవిస్.. జట్టు సభ్యులకు ధోనీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడని అన్నాడు.ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడడం మర్చిపోలేని అనుభవం. మీకో విషయం చెప్పాలి.. ఎంఎస్ ధోనీ అద్భుతమైన వ్యక్తి. తొలిసారి సీఎస్కేకు ఆడుతున్న నాకు ఆయన ఎంతో అండగా ఉన్నాడు. మైదానం బయట కూడా ధోనీ సహచరులకు సమయం కేటాయిస్తాడు. అందరినీ తన గదికి ఆహ్వానిస్తాడు. క్రికెట్ గురించి ఏ సందేహం ఉన్నా తీరుస్తాడు. నిద్రపోతున్నప్పుడు మినహాయించి అతడి గది తలుపు తెరిచే ఉంటుంది. నేను కూడా చాలాసార్లు ధోనీ గదికి వెళ్లాను. ఇద్దరం క్రికెట్ గురించి.. అతడి హాబీల గురించి మాట్లాడుకున్నాం. అతడు నిజంగా స్ఫూర్తినింపే క్రికెటర్' అని బ్రెవిస్ వెల్లడించాడు.

## టీ20 లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్.. ఎఫ్ఐఆర్ నమోదు..!

**-05సెప్టెంబర్-నేటి భారత్.**
ఫ్రాంచైజీ క్రికెట్‌కు క్రేజ్ పెరగడంతో మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించేందుకు కొందరు బుకీలు ప్రయత్నిస్తున్నారు. తాజాగా యూపీ టీ20 లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపింది. కాశీ రుద్రాస్ ఫ్రాంచైజీ యజమాని అర్జున్ చౌహన్ కు ఒక బుకీ ఏకంగా భారీగా డబ్బులు ఆఫర్ చేశాడు. తాను చెప్పినట్టుగా చేస్తే రూ.1 కోటి ఇస్తానని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించాడు. దాంతో.. సదరు బుకీపై అర్జున్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాంతో, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.లక్నోకు చెందిన ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్ ఏ%జఆజూంంబిఋనెతీఋఅఆ% ఐడీతో ఆగస్టు 31న కాశీ రుద్రాస్ యజమాని అర్జున్ చౌహన్‌కు మెసేజ్ పంపాడు. తనను తాను బుకీగా పరిచయం చేసుకున్న అతడు మ్యాచ్ ఫిక్సింగ్ చేయాల్సిందిగా కోరాడు. తాను







సూచించిన విధంగా జట్టులోని ఒక ఆటగాడు చేసేలా చూడాలని.. అలా చేసినందుకు రూ.1 కోటి ఇస్తానని అర్జున్‌కు చెప్పాడు. డబ్బులను యూఎస్ డాలర్ల రూపంలో ఆన్‌లైన్‌లో పంపిస్తానని అన్నాడు. దాంతో.. కాశీ రుద్రాస్ ఓనర్ అర్జున్ ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశాడు. అతడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# స్పోర్ట్స్

## ఏడో వరల్డ్ కప్‌పై గురి.. ఆల్‌రౌండర్లతో వచ్చేస్తున్న ఆస్ట్రేలియా..!



**-05సెప్టెంబర్-నేటి భారత్.**
ఐసీసీ టోర్నీల్లో తిరుగులేని ఆస్ట్రేలియా మరోసారి వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుసార్లు విజేతగా నిలిచిన ఆసీస్ పటిష్టమైన స్క్వాడ్‌తో భారత్‌కు వస్తోంది. అలీసా హేలీ కెప్టెన్‌గా శుక్రవారం సెలెక్టర్లు పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఎప్పటిలానే ఇప్పుడు కూడా మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్, డార్సీ బ్రౌన్, జార్జియా వరేహమ్‌లను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.'వరల్డ్ కప్ స్క్వాడ్ ఎంపికలో మేము అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకున్నాం. భారత్, శ్రీలంకలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలుసు. అందుకే.. సోఫీ మొలినెక్స్‌కు స్క్వాడ్‌లో చోటిచ్చాం. గాయం నుంచి కోలుకుంటున్న ఆమె వరల్డ్ కప్ వరకూ ఫిట్‌నెస్ సాధిస్తుందనే నమ్మకం మాకుంది అని ఆస్ట్రేలియా జాతీయ సెలెక్టర్ షాన్ ఫ్లెగ్లెర్ వెల్లడించాడు. ప్రపంచ కప్‌లో అధిపత్యం చెలాయించే ఆసీస్ ఈసారి కూడా మెగా టోర్నీకి పక్కా ప్లాన్‌తో వస్తోంది. టాపార్డర్‌లో దంచికొట్టేందుకు అలీసా హేలీ, డార్సీ బ్రౌన్, ఫోబె లిచ్‌ఫీల్డ్ ఉన్నారు. తహ్లియా మెక్‌గ్రాత్, జార్జియా వరేహం, ఎలీసా పెర్రీ, అషే గార్డ్‌నర్ ఆల్‌రౌండర్లుగా ఇరగదీయడం ఖాయం. మేఘన్ షట్, సథర్‌లాండ్, జార్జియా వొల్‌తో కూడిన పేస్ దళం కూడా పటిష్టంగానే ఉంది.

**ఆస్ట్రేలియా స్క్వాడ్ :** అలీసా హేలీ(కెప్టెన్), తహ్లియా మెక్‌గ్రాత్(వైస్ కెప్టెన్), డార్సీ బ్రౌన్, అషే గార్డ్‌నర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలనా కింగ్, ఫోబె లిచ్‌ఫీల్డ్, సోఫీ మొలినెక్స్, బేత్ మూనీ, ఎలీసా పెర్రీ, మేగన్ షట్, అనాబెల్ సథర్‌లాండ్, జార్జియా వొల్, జార్జియా వరేహమ్.



# డిసెంబర్‌లో విడుదలకు సిద్దంగా అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి. ముఖ్యంగా వీఎఫ్‌ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటంతో, సినిమాకు కావాల్సిన మాస్ విజువల్ ఎఫెక్ట్ డెలివర్ చేయాలంటే మరికొంత సమయం అవసరం కావడంతోనే రిలీజ్ వాయిదా వేశామని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాలో బాలయ్య సరసన సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించ నున్నారు. మాస్, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలు, యువతకి సందేశం ఇలా విభిన్న అంశాలను మిళితం చేస్తూ బోయపాటి శ్రీను ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు- సమాచారం. తమన్ సంగీతం, పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు మాస్ ఫెస్టివల్‌ను తలపించేలా ఉంటాయని టాక్. రిలీజ్‌కు ముందే ఈ సినిమా డిజిటల్ హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయని సమాచారం. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జియో హాట్‌స్టార్', రూ.85 కోట్లు- చెల్లించి డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకుంది. సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్ చిత్రాల తర్వాత బాలయ్య - బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో విశ్వాసం మరో లెవెల్‌కి చేరింది. ఇప్పుడు అదే జోడీ నుంచి వస్తున్న 'అఖండ 2' మరింత భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.

# నా కూతురు చూసే సినిమాలు ఇప్పటివరకు చేయలేదు

## ఆలియా భట్

బాలీవుడ్ నటి ఆలియా భట్ ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు తన కూతురు రాహాతో సమయం గడపడమే కాకుండా తన గురించి ఆసక్తికరమైన విషయాలను సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఈ అమ్మడు తన సినిమాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఏదీ కూడా నా కూతురు చూసేలా లేదని ఆలియా తెలిపింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ నుంచి మొదలుకొని, గల్లీ బాయ్, గంగూబాయి కతియావాడి, రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ వంటి సినిమాలు నా కూతురు చూసేటంత వయసులో లేదు. తన కోసం కొత్తగా సినిమాలు చేయాలి. తాను నవ్వుకునే సినిమాలు చేయాలని అనుకుంటున్నాను అంటూ ఆలియా తెలిపింది. అంతేగాకుంగా.. తన భర్త నటించిన 'బర్ఫీ' సినిమా రాహా చూడగలిగేలాగా ఉంటుందని.. ఆ చిత్రం సరదాగా.. సున్నితంగా ఉంటుందని తెలిపింది.ఆలియా సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం 'లవ్ అండ్ వార్' అనే సినిమాలో తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో నటిస్తుంది. ఈ సినిమా విక్కీ కౌశల్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్నాడు.






# అక్కినేని హీరోతో ఎయిర్‌పోర్ట్‌లో దొరికిన యంగ్ బ్యూటీ..

## మరోసారి హాట్ టాపిక్‌గా వీరి రిలేషన్?


సినీ ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకే చిత్రంలో కనిపించినా లేదా తరచూ కలుసుకుంటే, వారి మధ్య ఏదో ఉందని పుకార్లు ఎప్పుడూ హాట్ టాపిక్ అవుతుంటాయి. తాజాగా, టాలీవుడ్ యాక్టర్ సుశాంత్ మరియు నటి మీనాక్షి చౌదరి జంట వార్తలలోకి ఎక్కారు. తాజాగా ఈ జంట ఎయిర్‌పోర్టులో కలిసి కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందంటూ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. ఆ వీడియోలో మీనాక్షి ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్‌బ్యాగ్ తో నడుస్తుండగా, సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్‌ను పట్టుకుని ఉన్నాడు. వీరిద్దరూ క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తున్న దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి .మీనాక్షి చౌదరి 2021లో 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రం ద్వారా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో హీరోగా సుశాంత్ నటించగా, అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మంచి స్నేహం కొనసాగుతోంది. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి కనిపించిన ప్రతిసారీ వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందంటూ రూమర్స్ తెగ వెలువడుతున్నాయి. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారనే ఊహాగానాలు వస్తున్నాయి. వీటి గురించి మీనాక్షి పలు ఇంటర్వ్యూలలో స్పందిస్తూ.. "సుశాంత్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే" అని స్పష్టంగా చెప్పింది. అయినా ఈ పుకార్లు మాత్రం ఆగడం లేదు.ప్రస్తుతం మీనాక్షి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నవీన్ పోలిశెట్టితో కలిసి 'అనగనగా ఒక రాజు' సినిమాలో నటిస్తున్నారు. ఇటీవలి కాలంలో జపాన్ ట్రిప్‌కి వెళ్లిన ఆమె, అక్కడి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ సందడి చేసింది. ఇప్పుడు ఈ కొత్త వైరల్ వీడియోతో మళ్లీ మీనాక్షి - సుశాంత్ జంట చర్చల్లోకి వచ్చింది. దీనిపై ఇద్దరూ ఏదైనా అధికారికంగా క్లారిటీ ఇస్తారో లేదో తెలియదు కానీ, అప్పుడప్పుడూ ఇలా బయట కలిసి కనిపించడం అభిమానుల ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేస్తోంది. మీనాక్షి చౌదరి తెలుగులో ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తోంది. మీనాక్షి చౌదరికి మరో బంపర్ ఆఫర్ వచ్చిందని తెలుస్తోంది. ఈ భామకు లేటెస్ట్‌గా చిరంజీవి సినిమాలో అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది.

# 'కిష్కిందపురి' సెన్సార్ కంప్లీట్.. పిల్లలు, గుండె ధైర్యం లేని వారు ఈ సినిమాకు రావోద్దు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ , అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కిష్కిందపురి' . హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్ళపాటి దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కాబోతుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్, టీజర్‌లు ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఎటువంటి కట్స్ లేకుండా ఏ() సర్టిఫికెట్‌ను జారీ చేసినట్లు చిత్రబృందం తెలిపింది. అయితే ఈ సినిమాకు పిల్లలకు అనుమతిలేదని తెలిపిన చిత్రబృందం.. గుండె ధైర్యం లేని వారు ఈ సినిమాకు రావోద్దని విజ్ఞప్తి చేసింది.




# ఉపాసన ఎమోషనల్ పోస్ట్.. అతనితో నా ప్రయాణం ముగిసిందంటూ కామెంట్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సతీమణి, అపోలో హెల్త్ వైస్ ఛైర్‌పర్సన్, సామాజిక సేవలో చురుకైన ఉపాసన కామినేని భక్తి పథంలో మరో ముందడుగు వేసింది. నిత్యం తన కార్యాలయ జీవితం, హెల్త్ ఇష్యూస్, ఫ్యామిలీ విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ కనిపించే ఉపాసన, తాజాగా 9 వారాల సాయిబాబా వ్రతాన్ని పూర్తి చేసి తన మనోవేదన, భక్తిని ప్రేక్షకులతో పంచుకున్నారు. గత గురు పౌర్ణమి రోజున (జూలైలో) ఉపాసన సాయిబాబా వ్రతాన్ని ప్రారంభించారు. ఈ ప్రయాణంలో ఆమెకు సపోర్ట్‌గా నిలిచిన వ్యక్తి క్లింకారా, నర్స్ లతా సిస్టర్. ఇద్దరూ కలిసి ఈ భక్తిమార్గాన్ని ప్రారంభించిన విషయం ఇప్పటికే ఆమె వెల్లడించారు. తాజాగా, సెప్టెంబర్ 4న వ్రతం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేశారు.వ్రతం ముగిసిన సందర్భంగా ఉపాసన.. గురు పౌర్ణమి నాడు ప్రారంభించిన నా సాయిబాబా వ్రతం 9 వారాల పాటు కొనసాగింది. శాంతి, స్వస్థత, విశ్వాసంతో నా ప్రయాణం ముగిసింది. బాబా ఆశీస్సులతో నేను కోరుకున్న దానికన్నా ఎక్కువ దక్కింది. జీవిత కాలంలో వీలైనంత మందికి సేవ చేయాలని బాబాను ప్రార్థించాను. ఈ రోజు అత్తమ్మాస్ కిచెన్ తరపున భోజనం వడ్డిస్తున్నాము. జై సాయిరామ్. ఈ వీడియో మరియు క్యాప్షన్‌ను చూసిన అభిమానులు ఎంతో ఎమోషనల్‌గా స్పందిస్తున్నారు. ఉపాసన మానసికంగా బలంగా ఉండడాన్ని అభినందిస్తున్నారు. తన బిజీ షెడ్యూల్ మధ్యలోనూ ఉపాసన భక్తితో వ్రతం చేయడం విశేషం. చిన్ననాటి నుంచే దేవుని మీద తనకు ఉన్న విశ్వాసాన్ని ఆమె ఎన్నో సందర్భాల్లో తెలియజేశారు. వ్రతం మొదలుపెట్టిన దగ్గర నుంచి సానుకూల ఆలోచనలు, శాంతి, అనుకూల పరిస్థితులు తలుపు తట్టాయని ఆమె అనుభవాన్ని పంచుకున్నారు. ఈ పవిత్ర ప్రయాణాన్ని చూసిన రామ్‌చరణ్ అభిమానులు ఉపాసనను అభినందిస్తూ సోషల్ మీడియా కామెంట్లతో ముంచెత్తుతున్నారు. బాబా ఆశీస్సులతో ఆమె కుటుంబం శుభం చేకూరాలని కోరుకుంటున్నారు.ఉపాసన వ్యక్తిగత జీవితం, పాజిటివ్ ఎనర్జీ, సామాజిక సేవా రంగాల్లో ఆమె చూపుతున్న కమిట్‌మెంట్ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492